అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 22 మే 2026 పేజీలు : 04

సత్ఫలితాలు ఇస్తున్న మహిళా కౌన్సెలింగ్ సెంటర్

- కదిరి నియోజకవర్గ మహిళలకు వరం - కౌన్సెలింగ్ తో మహిళల్లో మార్పులు - డీఎస్పీ శివ నారాయణస్వామి చొరవ తో తగ్గిన కేసులు

మహిళా కౌన్సిలింగ్ సెంటర్లో కేసులు విచారిస్తున్న కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామి.. చిత్రంలో సిఐ నారాయణరెడ్డి తదితరులు ,రెడ్స్ ఎన్జీవో సంస్థ ,సీఈఓ, భానుజా , మహిళా కౌన్సిలింగ్ సెంటర్ పనితీరును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ (ఫైల్ ఫోటో)

అనంతపురం, మే 21, (ప్రభాతవార్త బ్యూరో)

అక్కడికి వెళ్తే తమకు న్యాయం జరుగుతుం దని భరోసా బాధిత మహిళల్లో ఏర్పడింది. కుటుంబ కలహాలు సమిసిపోతాయని , తమ ఇక్కట్లు, తమబాధలు పరిష్కరిస్తారని మహిళ ల్లో ఆశ ఏర్పడింది. ఆ మహిళా కౌన్సిలింగ్ సెంటర్ తరపున పోలీసు అధికారులు, న్యాయవాదులు, ఒస్వచ్ఛంగా సంస్థ ప్రతిని ధులు కలిసికట్టుగా చేస్తున్న కృషికి మంచి ఫలితాలు వస్తున్నాయి. తక్కువ కాలంలోనే రాయలసీమ జిల్లాల్లో ఓ డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన మహిళా కౌన్సిలింగ్ సెంటర్ కు ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చింది. ఆ మహిళా కౌన్సిలింగ్ సెంటర్ ఎక్కడో లేదు శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో ఉందండోయ్. కడు పేదరికం, నిరక్షరాస్యత, అవగాహన లోపం వంటి కారణాలతో కదిరి శాసనసభ నియోజకవర్గ పరిధిలో కదిరి టౌన్, కదిరి రూరల్, తలుపుల, ఎన్ . పీ.గుంట, గార్లపెంట, నల్లచెరువు, తనకల్లు మండలాల్లో మహిళలు అనేక సమస్యలతో సతమతమవు తున్నారు. అనేక సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేస్తే ఆ కేసులు మరిన్ని కుటుంబ సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. అదే సమయంలో ఒకవేళ కేసునమోదు చేస్తే కుటుంబ సభ్యులు అవమానపరంగా గురికా దంతో పాటు సంబంధిత మహిళ మానసిక వేదనకు గురి అయ్యే అవకాశం ఉంది. కదిరి ప్రాంతంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే కదిరి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలోని భవనంలో మహిళా కౌన్సిలింగ్ సెంటర్ ను ఏడాది జనవరి ఒకటో తేదీన ప్రారంభించారు. కదిరి ప్రాంతంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారికి ఉపశమనం కల్పించాలన్న లక్ష్యంతోనే మహిళా కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించారు. మహిళా కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులుగా కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ ఐ భువనేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ ప్రభావతి, శిక్షణ పొందిన మధ్యవర్తులు అయిన కదిరి న్యాయవాదులు నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ఖాజీ మన్నన్ సాబ్, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మస్నా బేగం, మోహతాజ్ లు ఉన్నారు. కదిరి డి.ఎస్.పి జె .శివన్నారాయణ స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో ఈ మహిళా కౌన్సిలింగ్ సెంటర్ తక్కువ కాలంలోనే మహిళల జీవితాల్లో వెలుగు నింపుతోంది. మహిళ కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులు సెంటర్ కి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా భార్యాభర్తలకు వివిధ రూపాల్లో కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపడంతో పాటు చక్కగా కాపురాలు చేసుకొని జీవించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాది జనవరి ఒకటవ తేదీ నుంచి ఏప్రిల్ 30 తేదీ వరకు 107 ఫిర్యాదులు మహిళా కౌన్సిలింగ్ సెంటర్ గా అందగా వాటిలో 8 కేసులు మాత్రమే నమోదు చేశారు. మిగతా 99 ఫిర్యాదుల్లో ఆయా కుటుంబ సభ్యులకు, భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి భార్యాభర్తలను కలవడం విశేషంగా చెప్పొచ్చు. ఏడాది జనవరిలో 30, ఫిబ్రవరిలో 20, మార్చిలో 32, ఏప్రిల్ లో 25 ఫిర్యాదులు మహిళా కౌన్సిలింగ్ సెంటర్ సెంటర్ కు అందాయి. మహిళా కౌంటింగ్ సెంటర్ సభ్యుల ప్రత్యేక కృషి వల్ల 99 ఫిర్యాదుదారులలో మార్పులు తీసుకొచ్చి పేదరికంతో ఇక్కట్ల గురవుతున్న మహిళలల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలో అదే ప్రాంతంలో గత ఏడాది 29 కేసులు నమోదైతే ఈ ఏడాది కేవలం ఎనిమిది కేసులు మాత్రమే నమోదు అయ్యాయి. దీన్ని బట్టి మహిళా కౌన్సిలింగ్ సెంటర్ కృషి ఏమిటో అన్నది అర్థం చేసుకోవచ్చు. 2025 సంవత్సరం జనవరిలో 9, ఫిబ్రవరి 5 మార్చిలో నాలుగు, ఏప్రిల్ లో 11 కేసులు నమోదు అయ్యాయి. మహిళా కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన తర్వాత 2026 జనవరిలో నిల్, ఫిబ్రవరిలో ఒకటి, మార్చిలో 3, ఏప్రిల్ లో నాలుగు కేసులు కేసును నమోదు అయ్యాయి.. మహిళా కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులు కృషి ఉన్న భార్యాభర్తల గొడవల విషయంలో కేసులు తగ్గాయి. కదిరి పట్టణంలో పోలీసు అధికారులు ఏర్పాటు చేసిన మహిళా కౌన్సిలింగ్ సెంటర్ వల్ల మేమిద్దరం మళ్లీ కలుసుకున్నాం. ఈ సెంటర్ లేకపోతే విడిపోయే ప్రమాదం ఉండేది. ఈ మహిళా అకౌంటింగ్ సెంటర్లో పోలీసులు ప్రవర్తించిన తీరు, న్యాయవాదుల అందించిన సూచనలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు చెప్పిన మంచి మాటలు మాలో మార్పులు తీసుకొచ్చాయని పలువురు బాధిత మహిళలు ప్రభాతవార్త ప్రతినిధి తో అభిప్రాయపడ్డారు. ఇరువురికి నచ్చజెప్పి తాము కలిసి జీవించేందుకు కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులు చేసిన కృషిని ఎప్పుడూ మరువలేవని , ఎప్పటికీ వారికి కృతజ్ఞతలుగా ఉంటామని మహిళలు చెబుతున్నారు. మహిళలకు సద్వినియోగం చేసుకోవాలికదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి,,, కదిరిలో ఏర్పాటుచేసిన మహిళా కౌన్సిలింగ్ సెంటర్ ను మహిళలందరూ వినియోగించుకోవాలి. ఈ సెంటర్లో భార్యాభర్తల సమస్యలే కాకుండా మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మరి శాఖలతో సంప్రదించి పరిష్కరిస్తున్నాం. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నూతన సంవత్సరం కానుకగా ఈ ఏడది జనవరి 1వ తేదీన కదిరిలో మహిళా కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశాం . గత నాలుగు నెలల్లో 107 ఫిర్యాదులు రాగా అందులో 99 ఫిర్యాదుల్లో భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని కలిపినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ సెంటర్ కృషి వల్ల మహిళల జీవితాల్లో వెలుగు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సెంటర్ లో న్యాయవాదులుగా ఉంటూ మధ్యవర్తులుగా వ్యవహరించిన నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ఖాజీ మన్నన్ షాబు, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు భానుజా, ఆ సంస్థ సభ్యులు మస్నా బేగం, మోహతాజ్ ల కృషి ఎంతో ఉందని, ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాను. సెంటర్ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను..నాకెంతో ఆనందంగా ఉందిమహిళా ఎస్సై భువనేశ్వరి , కదిరి లో ఏర్పాటుచేసిన మహిళా కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా భార్యాభర్తలు కలుసుకున్న ఎందరో నాకు ఫోన్ చేసి సంతోషంగా కాపురం చేసుకుంటున్నామని చెబుతున్నారూ.. మహిళల్లో సంతోషం చూసి నాకు కూడా ఎంతో ఆనందం వేస్తుంటుంది. ఈ సెంటర్ కృషి సత్ ఫలితాలు ఇస్తోందని, ఈ మహిళా కౌన్సిలింగ్ సెంటర్లో న్యాయవాదులు, స్వచ్ఛత సంస్థ సభ్యులతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని, మహిళలందరూ వారి వారి సమస్యలను ఈ మహిళా కౌన్సిలింగ్ సెంటర్ దృష్టి తీసుకురావాలని పోలీస్ శాఖ తరపున మరి మరి కోరుతున్నాను.కదిరిలో పోలీసింగ్ బాగుందిభానుజా, సీఈఒ,రెడ్స్ స్వచ్ఛంద సంస్థ , , కదిరిలో పోలీసింగ్ బాగుంది. కదిరి డిఎస్పి, కదిరి అర్బన్ సీఐ ప్రత్యేకంగా మహిళా సమస్యల పరిష్కారం విషయంలో చూపిస్తున్నారు. కదిరిలో ఏర్పాటు చేసిన మహిళా కౌన్సిలింగ్ సెంటర్లో రెడ్స్ సంస్థ ప్రతినిధులు కూడా సభ్యులుగా ఉండి సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ కొత్తగా బాధ్యతలు తీసుకున్నప్పుడు తమ రెడ్స్ సంస్థ గతంలో పరిష్కరించిన 20 కేసులకు సంబంధించి కేస్ స్టడీ లను తీసుకెళ్లి వివరించాను. దీంతో ఎస్పీ వెంటనే స్పందించి ఈ కాన్సెప్ట్ బాగుంది అన్ని డివిజన్ కేంద్రాల్లో మహిళా కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అందులో భాగంగా కదిరి సెంటర్ సెంటర్లో ఏర్పాటుచేసిన మహిళా కౌన్సిలింగ్ సెంటర్లు బాగా పనిచేస్తున్నాయి. ఈ సెంటర్లలో భార్యాభర్తల గొడవలే కాకుండా మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై కౌన్సెలింగ్ ఇస్తున్నారు. పలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మహిళా కౌన్సిలింగ్ సెంటర్లను ఇంకా పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గన్‌మెన్ల తొలగింపు

- ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంలో గన్‌మెన్ల తొలగింపు ఎంత వరకు సమంజసం అంటున్న వైసిపి నాయకులు
- పోలీసు ఉన్నతాధికారులను కలిసే ఆలోచనలో వైసిపి జిల్లా నేతలు
- గన్‌మెన్ల తొలగింపు కక్షసాధింపు చర్య అంటున్న తోపుదుర్తి చందు

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి (ఫైల్‌ఫోటో)

వైసిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి చందు (ఫైల్‌ఫోటో)

అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో

వైసిపి నేత రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఉన్న 1+1 గన్‌మెన్లను తొలగిస్తూ పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేసి గన్‌మెన్లను వెనక్కి రావాలని పిలవడంతో వైసిపి వర్గీయుల్లో ఆందోళనలు నెలకొంది. ఎవరి ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యేకి గన్‌మెన్లను తొలగించారు.. దీని వెనుక ఉన్న కారణాలు ఏంటన్నది చర్చ నడుస్తోంది. రాప్తాడు నియోజకవర్గంలో రామగిరి, కనగానపల్లి, సికెపల్లి, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో పలు ఫ్యాక్షన్ గ్రామాలు ఉన్నాయి. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య గ్రామ కక్షలు ఉన్నాయి. గతంలో మాదిరి పెద్ద ఎత్తున ఫ్యాక్షన్ గొడవలు లేనప్పటికీ రాజకీయాల పరంగా ముఠా కక్షలు, వర్గ విబేదాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో సీఎంగా ఉన్నప్పటి నుంచి రాప్తాడు నియోజకవర్గంలో తనదైన శైలిలో కాంగ్రెస్ మద్దతు దారులకు అండగా ప్రకాష్‌రెడ్డి పోరాడుతూనే వస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వర్గాల మధ్య ఆదిపత్యపోరు ఎన్నో ఏళ్లగా నడుస్తోంది. రెండు పార్టీల నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూనే ఉంటారు. గత వైసిపి ప్రభుత్వంలో రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఉన్నప్పుడు 2+2 గన్‌మెన్లతోపాటు పెట్రోలింగ్ వెహికల్ కూడా ఉండేది. రాప్తాడు నియోజకవర్గంలో నెలకొన్న పాత కక్షల నేపథ్యంలో గన్‌మెన్ల సంఖ్య కొనసాగుతూ వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకాష్‌రెడ్డి గన్‌మెన్ల సంఖ్యను 2+2 నుంచి 1+1కు తగ్గించారు. ఆ తర్వాత పెట్రోలింగ్ వెహికల్‌ను కూడా తీసేశారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి 1+1 గన్‌మెన్లను కూడా తొలగించడంతో రాప్తాడు నియోజకవర్గ ద్వితీయ శ్రేణి వైసిపి నాయకులు, కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. రాప్తాడు నియోజకవర్గంలో వివిధ మండలాల్లో పార్టీ సమావేశాలు, గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు వైసిపి తరుపున మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వె ళ్లాల్సి ఉంటుంది. ఇప్పుడు గన్‌మెన్లను తొలగించడం ద్వారా ఎక్కడైనా గ్రామాల్లో రెండు వర్గాల మధ్య గొడవలు జరిగినప్పుడు ఆ ప్రభావంతో కార్యకర్తలను కలుసుకునేందుకు ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గ సమన్వయ కర్త హోదాలో వెళ్లాలనుకుంటే సమస్యలు ఉత్పన్నమైతే బాధ్యులు ఎవన్నది కూడా చర్చ జరుగుతోంది. ఈ విషయంలో పోలీసు ఉన్నతాధికారులు పునరాలోచించాలని వైసిపి నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదిలా ఉండగా సత్యసాయి జిల్లాకు చెందిన వైసిపి జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, పోలీసు ఉన్నతాధికారులను కలిసి సమస్యను విన్నవించాలని ఆలోచనలో ఉన్నారు.

ఇది కూటమి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు : వైసిపి నేత తోపుదుర్తి చందు

ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఉన్న గన్‌మెన్లను పూర్తిగా తీసి వేయడం కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని, ఇలాంటి కక్షపూరిత, కవ్వింపు చర్యలు ఎన్ని చేసినా మా గొంతు నొక్కలేరని ప్రజల తరుపున మా స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తామని వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (తోపుదుర్తి చందు) ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గన్‌మెన్లను తొలగించడంలో అసలు ఉద్దేశ్యం ఏమిటని ప్రజల తరుపున ప్రశ్నించే గొంతును బలహీన పర్చడమేనా అని ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి మాజీ ఎమ్మెల్యేలకు, వారి కుటుంబ సభ్యుల భద్రతకు ప్రాధాన్యతను ఇస్తూ రక్షణను పెంచిన పరిస్థితులు గుర్తు చేసుకోవాలన్నారు. ఇప్పుడు ప్రజల కోసం పోరాటం చేస్తున్న ప్రకాష్‌రెడ్డికి ఉన్న భద్రతను తగ్గించడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలను కుంటుందోని ఆయన ప్రశ్నించారు. 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నేతలపై కేసులు పెడుతూ అణచివేసేందుకు యత్నిస్తున్నారని, అక్రమ కేసులతో జైళ్లలో ఉంచి వైసిపి ఆత్మ విశ్వాసాన్ని దెబ్బకొట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో లింగమయ్య హత్యతో తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలకు నిదర్శనంగా తయారైందని, టిడిపి దౌర్జన్యాలను ఎండగట్టేందుకు వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, రాప్తాడు నియోజకవర్గానికి వచ్చారని, ఆ సందర్భంలో వైసిపి శ్రేణులు పాపిరెడ్డి పల్లికి వెళ్లకుండా పోలీసుల సహాయంతో అడ్డుకున్నట్లు తోపుదుర్తి చందు గుర్తు చేశారు. అనంతపురం రూరల్ మండలం పాపం పేటలో అక్రమ రిజిస్ట్రేషన్లను ప్రశ్నించినందుకు కేసులు బనాయించారని ఆయన వెల్లడించారు. ఈ విధంగా ప్రజా సమస్యలపై మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి స్పందిస్తుంటే కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తూ అణచివేస్తోందని ఆయన ఆరోపించారు. గన్‌మెన్ల తొలగించడం ద్వారా కక్షసాధింపు చర్యలకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోందని అర్థం అవుతోందన్నారు. ఇలాంటి కక్ష సాధింపు చర్యలు, నిర్భందాలకు తోపుదుర్తి సోదరులు భయపడరని వైసిపి నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటారని రాప్తాడు నియోజకవర్గంలో చివరి వరకు ప్రజల పక్షానే మా పోరాటం కొనసాగుతుందని వైసిపి నాయకుడు తోపుదుర్తి చందు వెల్లడించారు.

"ఆపరేషన్ క్లీన్ స్వీప్" సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

పుట్టపర్తి, మే 21, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, నిబద్ధతతో అమలు చేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అన్ని మున్సిపల్ కమిషనర్లు , డి.పి.ఇ.హెచ్.ఓ లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పై పలు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, ఎస్.ఓ.పి ప్రకారం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందుకు సంబంధించి ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, ఫ్లెక్సీలు, పోస్టర్లు, మరియు ప్రెస్ నోట్ల ద్వారా "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పై పట్టణాల్లో విస్తృత ప్రచారం కల్పించాలి. స్వయం సహాయక సంఘాలు , మహిళలు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, ఆర్.డబ్ల్యూ.ఏ లు, అపార్ట్మెంట్ అసోసియేషన్లు, ఎన్జీఓలు మరియు వార్డు సంక్షేమ కమిటీలను ఈ భాగస్వామ్యంలో క్రియాశీలకంగా చేర్చాలి. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో చేపట్టిన క్లీన్ స్వీప్ కార్యక్రమ వివరాలను ఎప్పటికప్పుడు సాస (ఎస్ ఏ ఎస్ ఏ)యాప్ లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎమ్ మోర్య బ్ ర ద్వా జ్, మున్సిపల్ కమిషనర్లు,అధికారులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు , హాజరైన సంబంధిత శాఖల అధికారులు

శ్రీ సత్యసాయి జిల్లా, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి

బాణాల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస మూర్తి, వెంకట పద్మ లతలు పిలుపునిచ్చా రు. గురువారం కలెక్టరే ట్ లోని పీజీఆర్ఎస్ హాలు నందు నందు ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గురు వారం జిల్లా బాలల హక్కు ల పరిర క్షణపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథు లుగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఏపీ ప్రభు త్వం 18 ఏళ్ల లోపు చిన్నారుల విద్యా, వైద్యం కోసం పెద్ద ఎత్తున నిధు లు మంజూరు చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోంద న్నా రు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన జీవించే, అభివృద్ధి చెందే, రక్షణ పొందే, భాగ స్వామ్యపు హక్కులను ప్రతి బిడ్డకూ అందేలా చూడాలన్నారు. ఉమ్మడి అనం తపురం, పుట్టపర్తి జిల్లాల్లో బాల్య వివాహాల నమోదు ఎక్కు వగా ఉందని, వీటిని అరికట్టేందుకు జీవో నెం. 39 ప్రకారం నియమితులైన నిరోధక అధికారులు పటిష్టంగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలి. వారి విద్యా, ఆరోగ్యం, వ్యక్తిగత భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యాం స్థలు సెల్‌ఫోన్లు, బైకులు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి హాస్టల్‌లో బాలల హెల్ప్‌లైన్ నంబర్ 1098, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వివరాలను ప్రదర్శించాలి. విద్యార్థుల కోసం సలహా/ఫి ర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలి. జిల్లాలో 14 ఏళ్ల లోపు బాలకార్మికులు లేకుండా గుర్తించి, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి. బాలల చట్టాలు ఉల్ల ంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. విద్యా, సంక్షేమ, ఐసీడీఎస్ అధికా రులు ప్రత్యేక చొరవతో సమన్వయం చేసుకొని పనిచేయాలి. మీడియాలో వచ్చే బాలల సమస్యల కథనాలపై తక్షణమే స్పందించి వాస్తవాల ను కలెక్టర్, కమిషన్ దృష్టికి తీసుకురావాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో డిఆర్ఓ కొండయ్య, సిడబ్ల్యుసి చైర్మన్ రామలక్ష్మి, ఐసిడిఎస్ పీడీ ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, సంక్షేమ శాఖ అధికారులూ పాల్గొన్నారు.

జూమ్ యాప్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశం

మహిళలు, చిన్నారుల భద్రతను ప్రాధాన్యతగా తీసుకోవాలి - జిల్లా ఎస్పీ జగదీష్

సమీక్ష చేస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైమ్ మే 21 ప్రభాతవార్త

జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో కేసులపై జిల్లా ఎస్పీ జగదీష్ దృష్టి సారించారు. డెకాయిటి, రాబరీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసుల ఛేదింపు రికవరీలు, రోడ్డు ప్రమాదాలు, 174 సీ ఆర్ పి.సీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్ బీ డబ్ల్యూస్ ఎన్ డి పీ ఎస్ కేసులలో దర్యాప్తు, సోషల్ మీడియా కేసులు గురించి పోలీస్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్య లను మొగ్గ దశలోనే తుంచేయడం వల్ల నేరాలు జరుగకుండా వీలు ంటుంది. మహిళల భద్రత బలోపే తం కోసం నూతనంగా అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్ లపై అవగాహన చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలిచ్చారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదా లను తగ్గించాలి. ఎన్ఫోర్స్మెంట్ పెంచాలి. మైనర్ డ్రైవింగ్ , డ్రంకన్ డ్రైవింగ్ , త్రిబుల్ రైడింగ్ , హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించని వాహన చోదకులకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలా పాలను కట్టడి చేయాలని... ఫ్యాక్షన్ ప్రభావి త/సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేసారు. మిస్సింగ్ వ్యక్తుల ఫోటోలను సిసిటివి 360 యాప్‌లో అప్ లోడ్ చేసి, ఫేస్ రికగ్నిషన్ టెక్నా లజీ ద్వారా వారి ఆచూకీని సత్వ రమే గుర్తించాలని ఆదేశించారు. దర్యాప్తు చేపట్టే అన్ని కేసుల్లోనూ తప్పనిసరిగా ఈసాక్ష్య యాప్‌ను వినియోగించి, ఘటనా స్థలాల ఫోటోలు, వీడియోలను అందులో నిక్షిప్తం చేయాలన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలకు అనుగుణంగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో అభి యోగ పత్రాలను (ఛార్జ్ షీట్లు) నిర్దిష్ట కాలపరిమితిలోగా న్యాయ స్థానాల్లో దాఖలు చేయాల న్నా రు. ఆపరేషన్ నైట్ సేఫ్టీ, స్టాప్ మైనర్ డ్రైవింగ్ కార్యక్ర మాలు సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వ హించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్ప నిసరిగా చేయాలన్నారు. ఈ సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విన్, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, మహబూబ్ బాషా, జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఏఎస్సైలు, పాల్గొన్నారు.

వార్డు విభజన అస్తవ్యస్తంపై ఆర్డీఓకు రాజకీయ పార్టీల వినతి

కళ్యాణదుర్గం టౌన్, మే 21, ప్రభాతవార్త

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న రాజకీయ పార్టీ సభ్యులు

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో చేపట్టిన వార్డు డీలిమిటేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా జరిగిందని ఆరోపిస్తూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు గురువారం ఆర్డీఓ వసంత్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. గతంలో ఉన్న వార్డుల పరిస్థితినే తిరిగి కొనసాగిస్తూ ఎలాంటి మార్పులు చేయకుండా విభజన చేపట్టారని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో గతంలో కొన్ని వార్డులు దాదాపు రెండు కిలోమీటర్ల మేర విస్తరించి ఉండటంతో అభివృద్ధి పనులు సక్రమంగా జరగలేదని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇద్దరు కౌన్సిలర్లు ఉన్న పరిస్థితి కూడా నెలకొన్నదని పేర్కొన్నారు. మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి వార్డుల విభజనలో గందరగోళ పరిస్థితులు కొనసాగుతున్నాయని అన్నారు. ఇటీవల డీలిమిటేషన్ ప్రక్రియలోభాగంగా 32 వార్డులుగా విభజించినప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాత విధానాన్నే యథాతథంగా అమలు చేశారని విమర్శించారు. కొత్తగా మార్పులు చేయకుండా పాత వార్డుల సరిహద్దులనే కొనసాగించడం వల్ల కళ్యాణదుర్గం అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వార్డు విభజనను క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా పునర్విభజన చేపట్టాలని మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ అయిన ఆర్డీఓకు, అలాగే మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎస్. అమనుల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాంభూపాల్ రెడ్డి, తాలూకా సీపీఐ కార్యదర్శి గోపాల్, తాలూకా సీపీఎం కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్, గోళ్ల తిప్పేస్వామి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త మృతి.. ఉమామహేశ్వర నాయుడు నివాళి

కంబదూరు, మే 21, ప్రభాతవార్త

కార్యకర్త భౌతిక దేహానికి నివాళులర్పిస్తున్న ఉమామహేశ్వర నాయుడు

కంబదూరు మండలం అచ్చంపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త హనుమంత రాయుడు ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు గురువారం గ్రామానికి చేరుకుని మృతుడి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంచెప్పారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఉమా వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఈనెల 22న 74 ఉడేగోలంలో భూ సమస్యల పరిష్కార వేదిక

రాయదుర్గం మే 21 ప్రభాతవార్త

ఒక నెల ఒక నియోజకవర్గం వర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమములో భాగంగా... భూ సమస్యల పరిష్కారము కొరకు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్డీవో కళ్యాణదుర్గము మండల స్థాయి అధికారులు 74 ఉడేగోళం గ్రామమునందు శుక్రవారము అనగా 22.వ తేదీన ఉదయం 9 00 గంటలకు హాజరు అవుతున్నారు. కలెక్టరు ఆర్డిఓ తో పాటు ఈ కార్యక్రమము నకు రాయదుర్గం శాసనసభ్యులు గౌ.శ్రీ. కాలువ శ్రీనివాసులు హాజరు కానున్నారు. కనుక ఉడేగోళం గ్రామ ప్రజలు భూసమస్యలు ఉంటె అర్జీ లు సమర్పించవలసినదిగా తాసిల్దార్ హరికుమార్ కోరారు

ఈనెల 28 కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రోఫీ కేసీఎల్3 క్రికెట్ టోర్నమెంట్

రాయదుర్గం మే 21 ప్రభాతవార్త

కాల్వ ఫౌండేషన్ చైర్మన్ కాలువ భరత్

ఈనెల 28 న రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రోఫీ కేసీఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు కాలువ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీయడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశ్యం. క్రీడలు యువతకు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. అలాంటి స్ఫూర్తితోనే కేసీఎల్3 క్రికెట్ టోర్నమెంట్ ను మండల స్థాయిలో నిర్వహించి, అనంతరం నియోజకవర్గ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా పోటీలు కొనసాగిస్తాము. మండల స్థాయిలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.20,000/ రన్నరప్ జట్టుకు రూ.10,000/ నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు అలాగే మండల స్థాయిలో ఎంపికైన టాప్4 జట్లు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారని అదనంగా అత్యుత్తమ బ్యాట్స్‌మన్, బౌలర్, ఆల్‌రౌండర్, యువ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వనున్నాము. రాయదుర్గం నియోజకవర్గ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, యువత మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను.

సకాలంలో జీతాలు ఇవ్వండి...!

ప్రతి ఏడాదిలాగే జీతాలు పెంచండి: సివిల్ సప్లై హామాలీల డిమాండ్...!

ధర్మవరం,మే 21,ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సివిల్ సప్లై హామాలీ యూనియన్ పిలుపుమేరకు ధర్మవరం మార్కెట్ యార్డ్ లో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు సివిల్ సప్లై హామాలీ యూనియన్ హామాలీలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఏడాదికి ఒకసారి సివిల్ సప్లై హామాలీలకు జీతం కొంతమేర పెరుగుతుందని. ఈ ఏడాది జనవరి నెలలో పెరగాల్సిన జీతాలు కూడా పెంచకుండా దాదాపు 5 నెలలుగా జీతాలు పెంచకపోగా.... ఇచ్చే జీతం కూడా రెండు నెలలకో...మూడు నెలలకో ఒకసారి ఇవ్వడం జరుగుతోందని, ప్రభుత్వం ఇలా చేస్తే తమ కుటుంబాలని ఎలా పోషించుకోవాలని సివిల్ సప్లై హామాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కనికరించి తమకు ఇస్తున్న అరకొర జీతాలు సమయానికి అందే విధంగా చేయాలని అంతే కాకుండా ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది పెరగాల్సిన జీతాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామాలీలు బాలు, కోటి, లక్ష్మన్న తదితర తోటి హామాలీలు పాల్గొన్నారు.

ఫుట్బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా జేవీ అనిల్ కుమార్, కార్యదర్శిగా సలీమ్

ఎన్నికైన నూతన కమిటీ.

హిందూపురం మే 21 ప్రభాతవార్త

సత్య సాయి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సాధారణ సమావేశం గురువారం హిందూపురంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ అబ్జర్వర్లు నీలాద్రి వెంకట కుమార్, పవన్ కుమార్ పర్యవేక్షణలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. నూతన కమిటీలో సత్యసాయి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా జె.వి అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శిగా మహమ్మద్ సలీం, ఉపాధ్యక్షుడిగా ఇర్షాద్ అలీ, చంద్రశేఖర్, హరిప్రియ, కోశాధికారిగా శేఖర్, సభ్యులుగా ఈశ్వరప్ప, శ్రీనివాసులు, నవీద్, ఆజాద్బాషా, చైతన్య, రోహిణి, అథ్లెటిక్ కమిటీలో గిరి పవన్, భవాని, క్రీడాకోట కమిటీలో ప్రవీణ్ కుమార్, చందనశ్రీ లను ఎన్నుకున్నారు.

గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

హిందూపురం టౌన్ మే 21 ప్రభాతవార్త

గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్పి నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పును అమలుపరుస్తూ గోవులను, మూగ జీవులను వధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో హిందువులంతా ఏకమై గోవధ చట్టం అమలుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రెస్ మీట్ అనంతరం హిందూపురం డి.ఎస్.పి కె.వి మహేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలకు విశ్వహిందూ పరిషత్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణప్ప చౌదరి, ఉపాధ్యక్షుడు నవీన్, కార్యదర్శి నరేంద్ర కుమార్, కోశాధ్యక్షులు ప్రకాష్ రావు, హిందూపురం నగర ప్రఖండ అధ్యక్షుడు నాగరాజు ప్రసాద్, బజరంగ్ దళ్ సంయోజక్ సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనం నడిపితే జైలుకే

వివరాలు వెల్లడిస్తున్న సిఐ కరీం

హిందూపురం టౌన్ మే 21 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హిందూపురం రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీం హెచ్చరించారు. గురువారం వాహనాల తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న డ్రైవర్ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం డ్రైవర్ కు 10,000 రూపాయల జరిమానా విధించినట్లు సిఐ కరీం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కరీం మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్లతోపాటు ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం తప్పదని తెలిపారు.

ఎరడికేరలో ఒకనేల ఒక గ్రామమం కార్యక్రమం

బ్రహ్మ సముద్రం మే 21 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసిల్దార్ సుమతి

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని ఏరడికేర గ్రామ మునందు తహసిల్దార్ సుమతి ఆధ్వర్యంములో గురువారం ఒక నెల ఒకగ్రామం కార్యక్రమం నిర్వహించ బడింది ఇందులో బ్బాగగా గ్రామంలోని భూసమస్యలను పారస్కారంలో భ్భాగగా రైతులతో సంప్రదించి పలు భూసమస్యలను రెవిన్యూ అధికారులు రైతులతోచర్చించి పరిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా తహసిల్దార్ సుమతి మాట్లాడుతూ రైతులు ప్రతిచిన్న విషయం స్నైత కోర్టుచ్చుట్టూ తిరిగి సమ్నయ డబ్బును వృతా చేసుకొనక పరస్పరం అనుకూలంగా తమ సమస్యలను పుర్కిష్కరించుకోవాలని తెలియ చేసారు అదేవిదంగా మీయొక్క సమస్య లను మా యొక్క దృష్టికి తెచ్చిన చో సాధ్యం అయినంత వరకు పరిష్కార్ర చేయగలమని తెలియ చేసారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సుమతి. ఆర్ ఐ నాగిరెడ్డి. వీఆర్వో ఇంద్రజ. సర్వేయర్ సచివాసలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పుట్టపర్తి డిపో వద్ద గేట్ ధర్నా

డిపో ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

పుట్టపర్తి టౌన్, మే 21, ప్రభాతవార్త

ఆర్టీసీని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ, ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రభుత్వ నిర్ణయాలను ఖండిస్తూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (విలీగేతి) ఆధ్వర్యంలో గురువారం పుట్టపర్తి ఆర్టీసీ డిపో గేట్ ముందు గేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిపో అధ్యక్షుడు ఈ. శివశంకర్, కార్యదర్శి ఎం. గంగులయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎస్. శ్రీరామ్ నాయక్, జిల్లా కార్యదర్శి షబ్బీర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి, ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ స్థలాలు, డిపోలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అలాగే మహిళలకు అమలు చేస్తున్న "జీరో టికెట్" విధానాన్ని పునర్విమర్శించాలని, మిగతా ప్రయాణికులకు సాధారణ టికెట్ విధానం అమలు చేయాలని కోరారు. గ్యారేజీలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా టూల్స్, మెటీరియల్స్ అందుబాటులో ఉంచాలని, లీడింగ్ హ్యాండ్ మెకానిక్స్, ఆర్టిజన్స్, వెల్డర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జె. అప్పిరెడ్డి, చంద్రాయుడు, ఎస్. హరికృష్ణ, ఎస్వీ నారాయణ, గ్యారేజీ కార్యదర్శి నూర్ మొహమ్మద్, మహిళా నాయకులు తిరుపతమ్మ, రాజమ్మ, విజయలక్ష్మి, బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా రాజకీయ కుట్రలకు పావులు కావద్దు

దళిత సమాజానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాయదుర్గం మే 21 ప్రభాతవార్త

సైకో జగన్ ఐదేళ్ల పాలనలో దళితులను అత్యంత కిరాతకంగా హింసించి, నయవంచనకు గురిచేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో విమర్శించారు. వైకాపా రాజకీయ కుట్రలకు పావులు కావద్దని దళిత సమాజానికి ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు రాయదుర్గం పట్టణంలో గురువారం నిర్వహించిన దళిత చైతన్య యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... ఐదేళ్ల జగన్ పాలనలో దళితులపై అనేక దౌర్జన్యాలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. దళితులను హింసించి, హతమార్చిన ఘటనలు రాష్ట్ర ప్రజలను కలచివేశాయన్నారు. డాక్టర్ సుధాకర్ వంటి ప్రతిభావంతుడి మరణానికి జగన్ ప్రభుత్వ కిరాతకత్వమే కారణమని ఆరోపించారు. అలాగే దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నాటి ఎమ్మెల్సీ అనంతబాబు ఇప్పటికీ విచారణను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఈ కేసులో సాక్ష్యాలను తారుమారు చేశారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయని తెలిపారు. వైకాపా పాలనలో దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దాదాపు 200 మంది దళితులు హత్యకు గురయ్యారని, దళితులపై దాడులు పదిరెట్లు పెరిగాయని పేర్కొన్నారు. వైకాపా పాలనలో జరిగిన అనేక ఘటనలు దళిత సమాజాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేశాయని అన్నారు. డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం వంటి ఘటనలను ప్రజలకు గుర్తుచేసి, దళితులపై జరిగిన అన్యాయాలను వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ దళిత చైతన్య యాత్రలను నిర్వహిస్తోందన్నారు. దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఒక దళిత యువకుడు హత్యకు గురైన ఘటనలో ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలిచిందని తెలిపారు. రూ.8.50 లక్షల ఆర్థిక సాయం, ఇంటి పట్టా, ఉచిత సోలార్ ప్యానల్ అందించడంతో పాటు కుటుంబ సభ్యుడికి ఉద్యోగ భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. దళిత వాడల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు ప్రతి ఇంటికి ఉచిత సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దళితుల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని, వైకాపా రాజకీయ కుట్రలకు పావులు కావద్దని దళిత సమాజానికి కాలవ శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి హరిజన ఆనంద్, జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేషులు, హరిజన నాగమ్మ, నాగరాజు, బండి భారతి, ప్రశాంతి, ధనర్జున ,తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో సంస్థాగత గృహ గణన విజయవంతం

-క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా నోడల్ అధికారి సూర్యవర్ధన్‌రెడ్డి, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

లేపాక్షి, మే 21 ప్రభాతవార్త

లేపాక్షిలో అన్ని రకాల సంస్థాగత గృహాల జనగణన (సెన్సస్) ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు సెన్సస్ జిల్లా నోడల్ అధికారి సూర్యవర్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక తహశీల్దార్ సౌజన్యలక్ష్మితో కలిసి లేపాక్షి పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సంస్థాగత గృహాల సమాచార సేకరణ ప్రక్రియపై పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. లేపాక్షి పరిధిలోని జవహర్ నవోదయ విద్యాలయం, ఏపీ రెసిడెన్షియల్ విద్యాలయం, బిసి వెల్ఫేర్ హాస్టళ్లతో పాటు అన్ని సంస్థాగత గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చార్జ్ పరిధిలో గుర్తించిన అన్ని సంస్థాగత గృహాల గణనను వందకు వంద శాతం విజయవంతంగా పూర్తిచేసినట్లు అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రెవిన్యూ సమస్యలకు పరిష్కారం - తాసిల్దార్ బ్రహ్మయ్య

మాట్లాడుతున్న తాసిల్దార్ బ్రహ్మయ్య

కనేకల్ మే 21 ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూ శాఖ అందించే సేవలపై గ్రామంలోని ప్రతి పౌరుడికి పూర్తి అవగాహన ఉండాలని తాసిల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక నెల ఒక గ్రామం నాలుగు సార్లు సందర్శన కార్యక్రమంలో భాగంగా గురువారం మాల్యం గ్రామంలో గ్రామ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తాసిల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బ్రహ్మయ్య మాట్లాడుతూ, పట్టాదారు పాసుపుస్తకాలు, భూమి రికార్డుల సవరణ, అడంగల్, 1బి, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు వంటి కీలక సేవలను రెవెన్యూ శాఖ అందిస్తోందన్నారు. ఈ సేవలపై ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. భూ సమస్యలు ఉంటే సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గోవిందరాజులు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారి మహబూబ్ బాషా, గ్రామ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉరవకొండ తహాశీల్దార్ కార్యాలయం తనిఖీచేసిన జాయింట్ కలెక్టర్

- రాచెర్ల గ్రామ కోరిలేషన్ డీఎల్ఆర్ ఎంట్రీస్ మాడ్యూల్ వ్యక్తిగత ధృవీకరణ

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త

తహాశీల్దార్ కార్యాలయంను తనిఖీచేసి అధికారులతో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

ఉరవకొండ తహాశీల్దార్ కార్యాలయంను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 4వ విడతలో రీసర్వే పూర్తి అయిన రాచెర్ల గ్రామానికి సంబంధించి కోరిలేషన్ డీఎల్ఆర్ ఎంట్రీస్ మాడ్యూల్‌పై వ్యక్తిగత ధృవీకరణ చేపట్టారు. డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డులు డేటా ఎంట్రీ ఎలా జరుగుతోందని వీఆర్వో లాగిన్‌ను ఓపెన్ చేయించి పరిశీలించారు. గ్రామంలో రీసర్వే పూర్తి అయింది కనుక భూముల వివరాలను వేగవంతంగా వీలేజ్ సర్వేయర్, వీఆర్వో, డీటీ, తహాశీల్దార్ లాగిన్లతో నమోదుచేయాలన్నారు. ఈ సందర్భంగా మ్యూటేషన్ తదితర అంశాలపై అవగాహన సిబ్బందికి కల్పించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ సిబ్బంది ఉన్నారు.

రాయితీ యంత్ర పరికరాల దరఖాస్తు గడువు 26 వరకు పొడగింపు

-ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, మే 21 ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న ఉరవకొండ ఏడిఏ ఎస్.సత్యనారాయణ

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలకోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 26వ తేదీ వరకు గడువును పొడగించడం జరిగిందని ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ట్రాక్టర్ పనిముట్లు, విత్తనం నాటడం త్రవ్వే యంత్రాలు, స్ప్రేయర్లు, స్వీయ చోదక ఇంప్లిమెంట్స్, 40 హెచ్‌పీ సామర్థ్యంగల మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, హార్వెస్టింగ్, నూర్పిడి యంత్రాలు, పంట తర్వాత విలువ జోడింపు యంత్రాలు, అవశేష నిర్వహణ ఎండు గడ్డి, మేత సామాగ్రిను అందిస్తోందన్నారు. ఇందుకోసం వజ్రకరూరు మండలానికి 48.49 లక్షలు, ఉరవకొండ మండలానికి 42.40 లక్షలు, గుంతకల్లు మండలానికి 35.88 లక్షలు, విడపనకల్లు మండలానికి 32.03 లక్షల రూపాయలు నిధులు కేటాయింపులు జరిగాయన్నారు. జనరల్ కేటగిరి కింద 570 పనిముట్లు, ఎస్సీ కేటగిరి కింద 50 పనిముట్లు, ఎస్టీ కేటగిరి కింద 30 పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు, మహిళా రైతులకు యూనిట్ ధరలో 50శాతం రాయితీ, ఇతర రైతులకు 40శాతం రాయితీతో ఇవ్వడం జరుగుతుందని ఏడీఏ ఎస్.సత్యనారాయణ వివరించారు.

ప్రతి గర్భవతి ఆసుపత్రిలోనే కాన్పు కావాలి

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్

గర్భవతులను పరీక్షిస్తున్న దృశ్యం

బ్రహ్మాసముద్రం మే 21 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ ఆధ్వర్యంలో వేపులపర్తి సబ్ సెంటర్లో గర్భవతుల కు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా గర్భవతు లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భవతి తన తొమ్మిది నెలల గర్భావధి కాలంలో నమోదు చేసుకున్న నాటి నుండి నెలరోజుల వ్యవధిలో రెండు టీటీ టీకాలు వేయించుకోవాలని, నాలుగుసార్లు డాక్టర్ దగ్గర పరీక్షలు చేయించుకోవాలని, ఆకు కూరలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే అదనపు ఆహారం కూడా తప్పనిసరిగా తీసుకోవాలని ఆసుపత్రిలోనే కాన్పు కావాలని తెలిపారు. అయితే ప్రతి గర్భవతి అభా ఐడి కలిగి ఉంటేనే గర్భవతిగా నమోదు చేసుకోవాలని అదేవిధంగా ప్రతి గర్భవతి దగ్గర ఎం సి పి కార్డు ఖచ్చితంగా ఉండాలని, దానిలో వైద్య పరీక్షలకు సంబంధించిన వివరాలు తప్పకుండా నమోదు చేయాలని తెలిపారు. కాన్పు అయ్యే తేదీ ముందుగా తెలుసుకొని ఆ తేదీలలో సంబంధిత ఆశా కార్యకర్త ద్వారా రవాణా సౌకర్యం సమకూర్చుకొని 108 ద్వారా ఆసుపత్రిలో అడ్మిట్ కావాలని తెలిపారు. ముఖ్యంగా హైరిస్క్ గర్భవతులు జాగ్రత్తగా ఉండాలని తరచు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 26 మంది గర్భవతులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఫీటోస్కోప్ ద్వారా పరీక్షించారు. ఆ తరువాత బిపి, షుగర్, హెచ్ బీ పరీక్షలు హెల్త్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి ఏఎన్ఎం రోజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు అనసూయ తిమ్మక్క మారెక్క పాల్గొన్నారు.

పుట్టపర్తిలో నూతనంగా మానవతా సంస్థ ఏర్పాటు

పుట్టపర్తి రూరల్ 21 ప్రభాతవార్త

పుట్టపర్తిలో నూతనంగా మానవతా స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎన్ రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సత్యసాయి అనుగ్రహ వృద్ధాశ్రమం లో మాట్లాడుతూ సంస్థ స్థాపన ఉద్దేశ నియమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న అభాగ్యులను, వృద్ధులను ,చనిపోయిన వారి కుటుంబాలకు మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారా మనోధర్య నింపడమే లక్ష్యంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అంబులెన్స్ సేవలు, వైకుంఠ రథాలు, బాడీ ఫ్రెజర్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. పుట్టపర్తి శాఖకు దాతల విరాళం ద్వారా రెండు బాడీ ఫ్రెజర్లు ను ప్రారంభించి వృద్ధాశ్రమం లో ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా పుట్టపర్తి శాఖను ఏర్పాటు చేసుకున్నారు. వారిలో అధ్యక్షులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు నంజి రెడ్డి, కార్యదర్శిగా జి శంకర, కోశాధికారిగా ఏం సుధాకర్, ఉపాధ్యక్షులుగా శివయ్య, సంయుక్త కార్యదర్శిగా హర్షవర్ధన్ రెడ్డి తో పాటు ఏసీ సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి కడప అనంతపురం జిల్లాల నుంచి మానవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



సంస్థ ద్వారా బాడీ ఫ్రెజర్లు అందిస్తున్న సభ్యులు

అవినీతి లంచగొండి ప్రిన్సిపాల్ మాకొద్దు..

- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించిన గిరిజన సంఘం నాయకులు

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

అవినీతి లంచగొండి ప్రిన్సిపాల్ మాకొద్దు.. అంటూ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించిన గిరిజన సంఘం నాయకులు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులం రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ అక్కడ అడ్మిషన్ల కోసం విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేసి పాఠశాలకు వచ్చే గ్రాంట్ వర్కులలో కాంట్రాక్టర్ల వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ కొద్ది రోజులు జైలు జీవితం గడిపి వచ్చిన తర్వాత సస్పెన్షన్ అనంతరం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలోని గిరిజన గురుకులం రెసిడెన్షియల్ పాఠశాలకు పోస్టింగ్ ఇవ్వడం విచారించ దగ్గ విషయమన్నారు. నాయకులు శివ కుమార్ నాయక్ గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గర్మా మల్లికార్జున నాయక్ గురువారం అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం నాయకులు ధనుంజయ నాయక్, బాబు నాయక్, రాజు నాయక్, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కలెక్టరు సారూ కనికరించండయ్యా

- కలెక్టర్ ఛాంబర్ ముందు దళితులతో బైఠాయించిన సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

దళిత సమస్యలపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వీడాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ ముందు దళితుల భూములు దౌర్జన్యంగా ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సాకే హరి బైఠాయించి నిరసన తెలిపారు. కుందుర్పి మండలం రుద్రంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 1447 లెటర్ గ్రామకంఠంగా ఉన్న భూమి దళిత కాలనీకి సంబంధించినదిగా ఉందన్నారు.

అదే గ్రామానికి చెందిన కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకొని పెద్ద నీటి సంపు షెడ్యూల్ నిర్మించుకుంటూ భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నగర కార్యదర్శి వెంకటేశు, నాగేంద్ర, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయుకులు సంజీవులు, హను మేష్, ఈరన్న, తిప్పేస్వామి, సర్దానప్ప, ఆంజనేయులు గ్రామస్థులు రాము, అశోక్, మర్రిస్వామి, నాగభూషణ, సురేఖ, మహాలక్ష్మి, యల్ల మ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సాకే హారి తదితరులు

కార్పొరేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు పోస్టర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

కార్పొరేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు కార్యక్రమాన్ని పిఎస్ఎఫ్-ఎఐఎస్ఎఫ్-యుఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు నిర్వహించ తలపెట్టారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి చేతులు మీదుగా ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరింప జేశారు. ఈ సందర్భంగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖా ధికారులు మాట్లాడుతూ.. మన పిల్లల మంచి భవిష్యత్తు కోసం తల్లిదండ్రు లందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డకూ నాణ్యమైన విద్యను అందించడం, మన ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవడం అందరి ప్రాథమిక బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని తల పెట్టిన నందుకు వారిని అభినందించారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అలం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసిం హ, జిల్లా కార్యదర్శి ప్రతిభా భారతి, జిల్లా కార్యదర్శి బీమేష్, హిరణ్య, కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

నార్పల మే 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దుర్గం గ్రామంలో ఆర్డిటి పాఠశాల ఆవరణంలో మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో, కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లా డుతూ.. గ్రామ ప్రజలకు బిపి, షుగర్, ఈసీజీ మరియు కంటి పరీక్షలు ఉచితంగా చేశారు. ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనమన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం మరియు జాగ్రత్తల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వైద్య శిబిరానికి వచ్చి పెద్ద సంఖ్యలో ఉచిత వైద్య పరీక్షలను వినియోగించుకున్నారున్నారు. మన గ్రామానికి వచ్చిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో కార్డియా లజిస్ట్ డాక్టర్ నాగేష్, ఆప్తా మాలజిస్ట్ డాక్టర్ ఇర్ఫాన్, మేనేజ ర్ అరీఫ్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు చిన్న ఓబులేసు, నాగేష్, వెంకటమ్మ, కోడి మూర్తి, వెంకటేష్, నడిపి ఓబు లేసు, పెద్దక్క ఓబులమ్మ పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న గ్రామ ప్రజలు

మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వమే లక్ష్యం - జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైమ్ మే 21 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షణలో బుధవారం స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఏ.ఆర్, ఈగల్, జీఆర్పీ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక యోగా ధ్యానంపై సాధన కార్యక్రమం నిర్వహించారు. ఖిహర్ట్ ఫుల్ నెస్‌ఖి సంస్థ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. హర్ట్ ఫుల్ నెస్ ట్రైనర్ యోగా టీచర్ డాక్టర్ గోపి ఈ కార్యక్రమానికి విచ్చేసి, పోలీస్ సిబ్బందికి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానంపై ప్రత్యేక సాధన చేయించారు. నిరంతరం విధుల్లో ఉం టూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొనే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతతను చేకూర్చడం, వారి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం వృత్తిపరమైన బాధ్యతలను మరింత ఉత్సాహంగా నిర్వహించేలా చేయడమే ఈ యోగా ధ్యాన సాధన యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. నిత్య జీవితంలో ధ్యానం యోగాలను ఒక భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకో వచ్చో డాక్టర్ గోపీనాథ్ వివరించారు. ఈ కార్యక్ర మంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం ఏ.ఓ రవిరాం నాయక్, సూపరింటెం డెంట్లు, ప్రసాద్ , నంద, ఆర్ ఎస్ఐలు జాఫర్, బాబ్జాన్, హనుమంతు, జీఆర్పీ ఎస్సై వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్ ఐ మద్దిలేటి, హర్ట్ ఫుల్ నెస్ ట్రైనర్లు గాయత్రి, లక్ష్మి పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా యోగా సాధన చేశారు.


మైదానంలో యోగ చేస్తున్న పోలీసులు

కోరం లేక వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం.

అనంతపురం రూరల్, మే 21 ప్రభాతవార్త :

అనంతపురం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక శుక్రవారానికి వాయిదా వేయడం జరిగిందని ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీవో దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్ మాట్లాడుతూ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి తగిన సంఖ్యలో ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో కోరం లేక శుక్రవారానికి ఈ సమావేశం వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు,మండల అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలిపారు.

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి - సిపిఐ నేతలు

నంబులపూలకుంట, మే 21 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గం ఎన్‌పి కుంట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని పెట్రోల్ బంక్ వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు నాయక్, బికెఎంయు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి రమణ, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ.. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నికల ముగిసిన మరో క్షణం ప్రజలపై ధరల భారం మోపడాన్ని సరైనది కాదని మండిపడ్డారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించకపోతే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. ఐదు రాష్ట్రాలలో ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రెండు రోజుల్లోనే వంట గ్యాస్ ధర అమాంతం పెంచారని తాజాగా పెట్రోల్ డీజిల్ లీటర్కు మూడు రూపాయలు చొప్పున అదుపు భారం మోకారని విమర్శించారు. ధరల పెంపుదల కోసమే పొదుపు చర్యలు ప్రకటించారని విమర్శిం చారు పెంచిన ధరలు తక్షణమే తగ్గించకపోతే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభు త్వం ఎన్నికలలో ఇచ్చినటు వంటి హామీ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పెంచిన రాష్ట్ర ప్రభుత్వ మే భరిస్తుం దన్నమాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, గంగుల ప్ప,నాయకులు నారాయణ, అదేప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


: నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నేతలు

ఆర్టిసిని ప్రైవేట్ పరం చేయడం ఆపాలి

కదిరి, మే 21 ప్రభాతవార్త

ఆర్టిసి సంస్థను ప్రైవేట్ పరం చేస్తామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.రమణ డిమాండ్ చేశారు. ఎన్ఎంయు ఆధ్వర్యంలో గురువారం రెండవ రోజు డిపో ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ.. స్త్రీ శక్తి పథకం వలన ఆర్టిసి సిబ్బందిపై పనిభారం ఎక్కువైందని, ఓవర్ లోడ్‌తో కండక్టర్లు, డ్రైవర్లు డ్యూటీలు నిర్వహించలేక పోతున్నారని కావున బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తామన్న నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహిళలకు జీరో టికెట్ వల్ల పొదుపు చర్యలు తీసుకోవచ్చని ఆ విధంగా ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని, ఖర్చులను ప్రోత్స హిస్తున్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు సెటిల్‌మెంట్ చేయలేదని, పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యో గులకు నూతన పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను ప్రకటించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరశెట్టి, జీవ్లానా యక్, ఓబులేసు, ఉత్తన్న, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, గురుమూర్తి, అబ్దుల్ రెహమాన్ రామయ్యలు పాల్గొన్నారు.


ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్ఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.రమణ

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

కదిరి, మే 21 ప్రభాతవార్త

పట్టణంలోని కోనేరు వీధిలో నివాసం ఉంటున్న వడ్డీ వ్యాపారం చేసే ప్రభాకర్ (35) అదృశ్యం అయినట్లు అతని భార్య వసుంధర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ డివి.నారాయణరెడ్డి తెలిపారు. 20వ తేది ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడని, బంధువులు, పరిచయమున్న వ్యక్తుల వద్ద ఆరా తీసినప్పటికీ ఆచూకీ లభించడంపై భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

తాడిపత్రిటౌన్, మే 21 ప్రభాతవార్త

అనంతపురం రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం తాడిపత్రి పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌కు, గ్రౌండ్ బ్యాలెన్స్‌కు మధ్య భారీగా తేడా ఉండటంతో రెండు షాపుల్లో అమ్మకాలను నిలిపివేశారు. అనంతపురం విజిలెన్స్ డిఎస్‌పి నాగభూషణం, సిఐ సద్గురుడు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాసుప్రకాష్, మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు తాడిపత్రిలోని రాఘవేంద్ర ఆగ్రో ఏజెన్సీస్, న్యూ అన్నదాత ఆగ్రో ఏజెన్సీస్‌లను తనిఖీ చేశారు. యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. రాఘవేంద్ర ఆగ్రో ఏజెన్సీస్‌లో 16.16.16 కాంప్లెక్స్ ఎరువు ఈపాస్ మిషన్ రికార్డుకు, గ్రౌండ్ బ్యాలెన్స్‌కు 15 బ్యాగులు (రూ.25,125) వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆ స్టాకు అమ్మకాలను వెంటనే నిలిపివేశారు. అలాగే న్యూ అన్నదాత ఆగ్రో ఏజెన్సీస్‌లో 20.20. 0.13 కాంప్లెక్స్ ఎరువు విషయంలో ఈపాస్ మిషన్‌కు, గ్రౌండ్ స్టాక్‌కు 26 బ్యాగులు (రూ.37,7 00) తేడా వుండడంతో ఆ స్టాక్ అమ్మకాలను కూడా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఫర్టిలైజర్ అమ్మిన వెంటనే ఈపాస్ మిషన్‌లో ఎంట్రీ చేయా లని, రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలని డీలర్లకు డిఎస్‌పి నాగభూషణం స్పష్టం చేశారు. నిబంధ నలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

స్టాక్‌ను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

పెట్రోల్ పోసి బైకును దహనం చేసిన కేసులో ముద్దాయి అరెస్ట్

తాడిపత్రిఅర్బన్, మే 21 ప్రభాతవార్త

పెట్రోల్ పోసి బైకును దహనం చేసిన కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఖలీల్‌బాష అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన ధనంజయరెడ్డి అనే వ్యక్తికి మధ్య వ్యక్తిగత కక్షల నేపథ్యంలో మూడు రోజుల క్రితం అర్ధరాత్రి ఖలీల్‌బాషకు చెందిన మోటార్‌సైకిల్‌పై ధనంజయరెడ్డి పెట్రోల్ పోసి నిప్పు అంటించడంతో మోటార్‌సైకిల్ పూర్తిగా కాలిపోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఖలీల్‌బాషను చంపుతానని భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి ముద్దాయి ధనంజయరెడ్డిని బుధవారం అరెస్ట్ చేసి తాడిపత్రి మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా అతన్ని రిమాండ్‌కు పంపడం జరిగిందని సిఐ తెలిపారు.

ముద్దాయిని రిమాండ్‌కు తరలిస్తున్న దృశ్యం

బ్రాహ్మణపల్లిలో నాకాబంది

తాడిపత్రిఅర్బన్, మే 21 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం రూరల్ అప్‌గ్రేడ్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అలాగే రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌కు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో వర్గ కక్షలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలు చేపట్టి నా కఠిన చర్యలు ఉంటాయని సిఐ హెచ్చరించారు. అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ గ్రామస్తులకు తెలియజేశారు.

ఇంటిలో సోదాలు నిర్వహిస్తున్న సిఐ, సిబ్బంది


గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి

యల్లనూరు, మే 21 ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కోట స్కూల్‌లో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పిల్లల హాజరు శాతం చాలా తక్కువగా ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు మంచి చదువు అందించడంతో పాటు ఆటల పోటీలు నిర్వహించి హాజరు శాతం పెంచారన్నారు. మొత్తం 70 మంది పిల్లలు ఉండేవారని ఈ సంవత్సరం కొత్తగా 1,2,3,4,5 తరగతులకు 40 మంది చేరారన్నారు. దీంతో హాజరు శాతం పెరిగిందని ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రంగస్వామి, ఉపాధ్యాయులు గిరి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డికి పిల్లల అప్లికేషన్ ఇస్తున్న దృశ్యం

షిరిడిసాయినాథునికి అభిషేకాలు

తాడిపత్రిటౌన్, మే 21 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయి మందిరములో షిరిడిసాయిబాబా గురువారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉదయం అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ బాబాకు అభిషేకాలు, అర్చనలతో పాటు మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకున్నారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.


సాయి బాబాను అలంకరించిన దృశ్యం

లక్ష్మినారాయణమ్మను పరామర్శించిన దాసరి వెంకటరమణ

శింగనమల, మే 21 ప్రభాతవార్త

మాజీమంత్రి నియోజవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న నాగులగుడ్డం గ్రామానికి చెందిన వన్నూరప్ప భార్య లక్ష్మినారాయణమ్మను వైసీపీ మండల పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు నాగులగుడ్డం దాసరి వెంకటరమణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆమెతో పాటి చికిత్స పొందుతున్న అందరికీ బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైసీపీ నాయకులు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా ప్రెసిడెంట్ రాజు, చిన్నజలాలపురం బ్యాళ్ల శ్రీనివాసులు, బ్యాళ్ల జస్వంత్. నాగులగుడ్డం ఆది, శరత్ రెడ్డి. సోధనపల్లి గిరి, వైసీపీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మినారాయణమ్మను పరామర్శిస్తున్న దాసరి వెంకటరమణ తదితరులు

విద్యార్థులకు పద్యాల పోటీలు

తాడిపత్రిటౌన్, మే 21 ప్రభాతవార్త

తాడిపత్రి శాఖా గ్రంథాలయంలో సమ్మర్ ఓరియ ంటేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వేమన, సుమతి శతక పద్యాల పోటీలను గురువారం నిర్వహించారు. పద్యాలు చక్కగా ఆలపించిన విద్యార్థులను అభినందించి, పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలు చిన్నతనం నుండే పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవడం వల్ల తెలుగు భాషపై మంచి పట్టు వస్తుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు కథలు చెప్పించడం, పుస్తక పఠనం, డ్రాయింగ్ నేర్పించారు. పిల్లలు ఉత్సాహంగా పాటలు పాడుతూ, డ్యాన్స్ చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.రవికుమార్ నాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరారెడ్డి, హనుమంతరెడ్డి, ఆదినారాయణ స్వామి, రమణ రాజు, చంద్రశేఖర్, సత్యప్రసాద్, వాసుదేవరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం. త్రైత సిద్ధాంతం పలు గ్రామాలలో అవగాహన సదస్సు

నల్లచెరువు, మే 21 ప్రభాతవార్త,

మండల పరిధిలోని. బొమ్మిరెడ్డిపల్లి జోగన్నపేట, అల్లుగుండు, రాగన్న గారిపల్లి గాజెఖాన్ పల్లి. పెద్దలంపల్లి, తలమర్ల వాండ్లపల్లి, దేవిడ్డిపల్లి గ్రామాలలో. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పొదలకూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేసవి సెలవులను పురస్కరించుకొని త్రైత సిద్ధాంత. భగవద్గీత అనుబంధ గ్రంథాల ప్రచారం గురువారం నిర్వహిం చారు. శ్రీకృష్ణుని గురించి ప్రత్యేకతను వివరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు. సభ్యులు పెంచల నరసయ్య. మధు, కిషోర్ ,వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ. కిరణ్. భాగ్యమ్మ కల్పనా. మాళవిక. తదితరులు పాల్గొన్నారు


గ్రామంలో త్రైత్రసిద్ధాంతం పై అవగాహన కల్పిస్తున్న సిద్ధాంత కర్తలు

ఘనంగా రాజీవ్ గాంధీ 21వ వర్దంతి వేడుకలు

కదిరి, మే 21 ప్రభాతవార్త

మాజీ ప్రధాన మంత్రి, రాజీవ్ గాంధీ 21వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎస్.అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వ హించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దూర దృష్టి వల్ల, ఆయన చలవ వల్లే ఈనాడు దేశం ఆధునిక టెక్నాలజీ రంగంలో దూసుకెళ్తోందంటే అందుకు కారణం రాజీవ్ గాంధీ ఆలోచనలే అని కొనియాడారు. దేశం కోసం ఉగ్రవాదుల చేతుల్లో ఆయన ప్రాణాలను అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అష్రఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందాదుల్లాఖాన్, మైనార్టీ పట్టణాధ్యక్షులు బాబా, ఇర్ఫాన్‌లు పాల్గొన్నారు.


రాజీవ్ గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

CHANGE OF NAME & SURNAME

I, Balakrishnan (Old Name) S/o Late Neelam Vema Reddy, Residing at D.No 6-1-127-7, Lakshmi Nagar, Anantapur City, Anantapur Dist. A.P 515 001. I have changed my Name & Surname from Balakrishnan (old name) to **NEELAM BALAKRISHNA REDDY** (new name) hence forth my name will be called as **NEELAM BALAKRISHNA REDDY** for all purposes

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్- 2
1వ ఫ్లోర్, త్రివేణి కాంప్లెక్స్, హోటల్ ప్యాలస్ హైట్స్ బిల్డింగ్, అబిడ్స్, హైదరాబాద్.

ఓ.ఎ నెం.375 ఆఫ్ 2026

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్స్, 1993 లోని రూలు 5 యొక్క సబ్-రూలు (2ఎ)తో చదువబడు చట్టంలోని సెక్షన్ 19 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సమన్సు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బెళుగుప్ప శాఖ, 900958, మెయిన్ బజార్, డోర్.నెం.39/1-41/1, వాసవి గుడి ప్రక్కన, బెళుగుప్ప, ఆంధ్రప్రదేశ్-515741

మరియు

శ్రీ అవిరెడ్డిగారి శంకర్ రెడ్డి మరియు ఇతరులు

టు,

1.శ్రీ అవిరెడ్డిగారి శంకర్ రెడ్డి, తండ్రి: సంజీవరెడ్డి, మేజర్, పురుషుడు, అంకంపల్లి గ్రామము, బెళుగుప్ప మండలము, అనంతపురము జిల్లా, ఎ.పి-515741.

2. శ్రీ ఎల్. తిప్పారెడ్డి, పురుషుడు, అంకంపల్లి గ్రామము, బెళుగుప్ప మండలము, అనంతపురము జిల్లా, ఎ.పి-515741.

..... ప్రతివాదులు

పత్రికా ప్రచురణ రూపంలో సమన్సు/ప్రత్యామ్నాయ సర్వీసు

ఓ.ఎ. నెం.375/2026 గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్ సమక్షంలో **19.05.2026**న లిస్ట్ అయినది. **Rs.38,63,546/-** రుణాలను రాబట్టుకొనుటకు మీమీద (ఓ.ఎ) దాఖలు చేయబడగా, సదరు చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద సదరు దరఖాస్తుపై గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్సు/నోటీసును జారీ చేసింది (దరఖాస్తుతోపాటు డాక్యుమెంట్ల కాపీలు వగైరా జతపరచబడినవి)

సదరు చట్టంలోని సెక్షన్ 19 యొక్క సబ్‌సెక్షన్ (4) ననుసరించి ప్రతివాదులైన మీకు ఈ క్రింది విధంగా ఆదేశించడమైనది.

1. కోరిన పరిహారాలు ఎందుకు మంజూరు చేయబడకూడదో సమ్మన్సు అందిన ముప్పై రోజుల్లోగా కారణం తెలుపుట.

2. ఒరిజినల్ దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారుచే నిర్దేశించబడిన విధంగా ఆస్తులు మరియు అసెట్స్ కాకుండా ఇతర ఆస్తులు లేదా అసెట్ల వివరాలను ప్రకటించుట.

3. ఒరిజినల్ దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎలో ప్రకటించబడిన హామీగల ఆస్తులు లేదా అట్టి ఇతర ఆస్తులతో లావాదేవి జరపడం లేదా విక్రయించడం నుండి మీరు నిరోధించబడినారు, సదరు ఆస్తుల జప్తు కొరకు దరఖాస్తు యొక్క విచారణ మరియు తీర్పు అపరిష్కృతంగా ఉన్నవి.

4. ట్రిబ్యునల్ యొక్క ముందస్తు ఆమోదం లేకుండా ఒరిజినల్ దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ క్రింద నిర్దేశించబడిన లేదా ప్రకటించబడిన ఇతర అసెట్లు మరియు ఆస్తులు లేదా/మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించబడిన ఏవేని అసెట్లను తన సాధారణ వ్యాపార క్రమంలో తప్ప, విక్రయం, లీజు లేదా మరేవిధంగానూ మీరు బదిలీ చేయరాదు.

5.మీరు సాధారణ వ్యాపార క్రమంలో హామీగల అసెట్లు లేదా ఇతర అసెట్లు మరియు ఆస్తుల అమ్మకం ద్వారా వసూలైన విక్రయ సొమ్ము వివరాలకు బాధ్యులౌతారు మరియు అట్టి అసెట్లమీద సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను కలిగిన బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలతో నిర్వహించిన ఖాతాలో అట్టి అమ్మకం సొమ్మును డిపాజిట్ చేయవలెను.

దరఖాస్తుదారుకు దాఖలు చేసిన వీటి కాపీతో పాటు లిఖిత పూర్వక నివేదికను దాఖలు చేయవల్సిందిగా మరియు **రిజిస్ట్రార్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - 2 సమక్షంలో 25.06.2026 న ఉ.10.30 గం.లకు హాజరు కావల్సిందిగా,** లేని యెడల సదరు దరఖాస్తు మీ పరోక్షంలో విచారించబడి నిర్ణయించబడునని కూడా మీకు సూచించడమైనది.

ఈ ట్రిబ్యునల్ ముద్రతో నాచే 20వ తేది, మె నెల, 2026న ఇవ్వబడినది.

సం/- అధీకృత అధికారి.

04ATP21.qxd:04ATP21.qxd 22/05/26 10:57 PM Page 1

పీపీఈ కిట్లు అడిగినందుకు డా.సుధాకర్‌ను వేధించి చంపారు
- వైసీపీ దళిత వ్యతిరేక పార్టీ అన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, మే 21 ప్రభాతవార్త

కరోనా సమయంలో పీపీఈ కిట్లు లేవని చెప్పినందుకు ఒక దళిత వైద్యున్ని వెంటాడి వేటాడి చంపిన సంఘటన ప్రజలెవరు మర్చిపోలేదని రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ సుధాకర్ సంస్మరణార్థం కార్యక్రమం నిర్వహించారు. 2021 మే 21న డాక్టర్ సుధాకర్ మరణించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొని ఎస్సీ కాలనీ వాసులతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. కరోనా తాండవిస్తున్న సమయంలో చాలా మందికి సరైన వైద్య సదుపాయాలు లేక చనిపోయాం్నారు. చివరకు వైద్యులకు పీపీఈ కిట్లు, మాస్కులు లేని దుస్థితిని డాక్టర్ సుధాకర్ ప్రశ్నించారన్నారు. అయితే ఓర్చుకోలేని అప్పటి వైసీపీ ప్రభుత్వం సస్పెండ్ చేస్తే.. వైసీపీ నాయకులు సోషల్ మీడియాతో పాటు ఆయన్ని నేరుగా వేధింపులకు గురి చేశారన్నారు. ఆయన గొంతు నొక్కాలన్న ఉద్దేశ్యంతో అరెస్టు చేసి అవ మానించారన్నారు. ఆ ఆవేద నతో ఆయన కుంగిపోయి మర ణించారన్నారు. డాక్టర్ సుధా కర్ మరణం వైసీపీ ప్రభుత్వం చేయించిన హత్యగా భావిం చాల్సి ఉంటుంద్నారు. ఆ ప్రభుత్వంలో ప్రశ్నించే వారిని

కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు

ఎలా వేధిస్తారని చెప్పేందుకు సుధాకర్ మరణం సాక్ష్యంగా నిలిచిందన్నారు. అందుకే 2024 ఎన్నికల్లో ఎస్సీలం తా వైసీపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. దళితులకు ఆత్మగౌరవం, సంరక్షణ కూటమి పాలనలో ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 21 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కా రానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువా రం కదిరి రూరల్ మండలం లోని మొటు కుపల్లి గ్రామంలోని సచివాల యం వద్ద ప్రజా దర్బార్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై అక్కడికి వచ్చిన ప్రజలతో క్షుణ్ణంగా తెలుసుకుని పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకు న్నారు. ఎక్కువ శాతం రేషన్‌కార్డు, ఇళ్ల స్థలాలు, నూతన పెన్షన్లు, రోడ్ల సమస్యలపై దరఖాస్తులు వచ్చాయన్నారు. దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర మిషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీభాను, తహశీల్దారు రెడ్డిశేఖర్, ఎంపిడిఓ పోలప్ప, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు
అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట

ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 21 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొ న్నారు. గురువారం కదిరి రూరల్ మండలంలోని మొటు కు పల్లి గ్రామంలో ఎన్‌హెచ్ ఎం నిధులతో నూతన ంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రా న్ని, నూతన సచివాలయ భవనా న్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఆరోగ్య ఉప కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రతిచోట ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎండిహెచ్ఓ నాగేంద్ర నాయక్, తహశీల్దారు రెడ్డి శేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగదారులపై ఆకస్మిక దాడులు
- రూ.37వేలు అపరాధ రుసుం వసూలు

అనంతపురం మే21 ప్రభాతవార్త

నగరలోని ఆరవ సర్కిల్ పరిధిలో నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించేవారిపై నగరపాలక సంస్థ కార్యదర్శి,ఇన్‌చార్జ్ ఆరోగ్య అధికారి సునీత ఆధ్వర్యంలో గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టి రూ.37వేలు అపరాధ రుసుం విధించి వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహిస్తున్నామని, నగరంలోని వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్‌ను వాడొద్దని, ప్రత్యామ్నాయం బ్యాగులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో సంబంధిత స్వర్ణవార్డు శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి ఒక్క నిమిషం కేటాయిద్దాం
-'1 నిమిషం-4 డబ్బాలు'పై అవగాహన పెంపొందిస్తున్న అధికారులు

అనంతపురం మే21 ప్రభాతవార్త

నగరాభివృద్ధికి ఒక్క నిమిషం కేటాయిద్దాం, '1 నిమిషం-4 డబ్బాలు'పై నగర ప్రజలకు అవగాహన కల్పిస్తూ నగర పరిశుభ్రతపై సంబంధిత పారిశుద్ధ్య విభాగపు అధికారులు, సిబ్బంది వీధుల్లో తిరుగుతూ చైతన్యం చేశారు. గురువారం నగర కమిషనర్ యశ్వంతరావు ఆదేశాల మేరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్-2026 మేరకు ఆరవ సర్కిల్ పరిధిలోని నవోదయ కాలనీ, శారదానగర్ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఆకుపచ్చ బుట్టలో తడిచెత్త, నీలం బుట్టలో పొడిచెత్త, ఎరుపుబుట్టలో శానిటరీ వస్తువులు, నలుపుబుట్టలో ప్రత్యేక సంర క్షణ వ్యర్థాలు వేరు చేసి చెత్తసేకరించేవారికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆరోగ్య అధికారి సునీత, 6వ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గనేనాయక్, స్వచ్ఛాంధ్ర ఐఈసి కోఆర్డినేటర్ వెంకటేష్‌తో పాటు సంబంధిత శానిటరీ సెక్రటరీలు,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుల పర్యటన
సందర్భంగా అర్జీల స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, మే 21 ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు గురువారం జిల్లా పర్యటన సందర్భంగా అర్జీలు స్వీకరించారు. ఇందులో భాగంగా దాదాపు 200 అర్జీలు కమిషన్‌కి ప్రజలు సమర్పించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వచ్చిన అర్జీలు అన్నీ కూడా సమగ్రంగా విశ్లేషించి వాటిని సంబంధిత శాఖ వారికి, అర్జీదారునికి, కలెక్టర్ వారికి, పంపుతూ, వెంటనే చర్య తీసుకున్న కమిషన్ షెడ్యూల్డ్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ విజయవాడకి సమర్పించవలసిందిగా కలెక్టర్ వారి తరపున ఉత్తర్వులు జారీ చేయడమైనది. ఇందులో భాగంగా సంబంధించిన శాఖ వారు చర్యలు తీసుకుంటూ, లేఖను గౌరవ ఎస్సీ కమిషన్, వారికి, అర్జీదారునికి, కలెక్టర్ వారికి పంపడం జరుగుతున్నది అని ఉన్న విషయం తెలియజేశారు.

చింత మనోహర్‌రెడ్డి కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ

మనోహర్‌రెడ్డి భౌతిక కాయానికి నివా కులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

శింగనమల, మే 21 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని తపోవనం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన చింత మనోహర్‌రెడ్డి భౌతిక కాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల టిడిపి నాయకులు సందర్శించి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ మారుతి నాయుడు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింత మనోహర్‌రెడ్డి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మినారాయణ, నిదనవాడ సుధీర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పిడుగు పాటుకు గురై.. రెండు ఎద్దులు మృతి
- నష్ట పరిహారం కొరకు ప్రభుత్వానికి సిఫారసు

మృతి చెందిన ఎద్దులను పరిశీ లిస్తున్న పశువైద్య అధికారులు

శింగనమల, మే 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏకుల నాగేపల్లి గ్రామంలో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం పడింది. ఈ సందర్భంలో పిడుగుపడటం తో గ్రామానికి చెందిన ప్రేమ్‌నా థ్‌రెడ్డి, వసంతకుమార్‌రెడ్డి రైతుల ఎద్దులు మరణించాయి. గురువారం సంఘటనా స్థలానికి ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి రమేష్ వెళ్లి మృత ఎద్దులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఒక ఎద్దు అంచన వ్యయం రూ.80వేల చొప్పున దాదాపు 1.60 లక్షలు ఉంటుందని ఆయన అంచనా వేశారు. ప్రాథమిక పరిశీలన ప్రకా రం ఉరుములు, మెరుపులు, ప్రతికూల వాతావరణ పరిస్థితి వల్ల మరణం సంభ వించినట్లు ఆయన భావిస్తున్నట్లు తెలిపారు. పోస్టు మార్టం నివేదికలు తయారు చేసి తదుపరి చర్యల కొరకు సంబంధిత వివరాల నివేదికను శింగనమల తహశీల్దారుకు, జిల్లా కలెక్టర్‌కు సమర్పించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్ట పరిహారం మంజూరు చేయుటకు సిఫారసు చేసినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి
- ఎంఈఓ నరసింహరాజు

పాంప్లెట్లు పంచుతున్న అధికారులు

శింగనమల, మే 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండల విద్యాధికారి నరసింహరాజు 6వ తరగతి ఎంట్రోల్‌మెంట్ ప్రత్యేక డ్రైవ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కర హరినాథ్, డివ్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, ఉపాధి హామీ ఏపిఓ భాగ్యలక్ష్మి, పంచాయితీ రాజ్ వర్ క్ ఇన్స్‌పెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి,గోపాల కృష్ణ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

మారని నడత..ఉన్నతాధికారుల ఉదాసీనత..!
ఃమేం దోచేస్తాం..మీరిటు చూడొద్దు..! - తూకాల్లో ఏజెన్సీల మాయాజాలం - ఆకస్మిక తనిఖీల్లో అవినీతి బట్టబయలు - అపరాధ రుసుము విధింపులో అధికారిపై ఒత్తిడి

ఇంటివద్దకే పంపిణీ..లోడుకొద్దీ అవినీతి..!

అవినీతిని తూస్తున్న తూనికలు కొలతల అధికారి

కేసు నమోదు చేసి అపరాధ రు సుం విధించిన తూ.కొ. అధికారి శంకర్

యాడికి(తాడిపత్రి), మే 21, ప్రభాతవార్త ఃయాడికి మండలం రాయ లచెరువులో తూనికలు కొల తల శాఖ అధికారి శంకర్ చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో గ్యాస్ సిలిండర్లలోని అవకత ్వకలు మంగళవారం బట్టబయ లయ్యాయి. యాడికిలోని లక్ష్మి రంగనాథ ఇండేన్ గ్యాస్‌కు సంబంధించిన వాహనాన్ని రాయలచెరువు శివాలయం వద్ద ఆపి అధికారి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టగా ప్రతి సిలిండరు లోనూ తక్కువ తూకం ఉన్నట్లు తేలడం విశేషం. వాహనంలోని 13 సిలిండర్లను తూకం వేయగా ప్రతి సిలిండరులోనూ సగటున 277 గ్రాములు(0.25 కిలోకు పైగా) వం తున తక్కువ తూకం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ ఇండేన్ గ్యాస్ సిలిండర్లను బహిరంగ ప్రదేశంలోని ఆలయ ఆవరణంలో తూకం వేస్తుండగా జనం పెద్ద ఎత్తున గుమిగూడారు. అడిగేవారు లేక ఏళ్ల తరబడి ఇలా తక్కువ తూకంతో మోసపోతున్నామని, ఏజెన్సీల దోపిడీ మాయాజాలానికి ఇంతకంటే ప్రత్యక్ష సాక్ష్యం ఇంకేం కావాలంటూ జనం చర్చించు కోవడం కనిపించింది.

తూనికల ప్రహసనం పూర్తయ్యాక రూ.50 వేల వరకు అప రాధ రుసుము విధించేలా ఆ అధికారి చర్యలు చేపట్టారు. ఇంతలో రాయల చెరువు ప్రాంతానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి బెదిరింపు ధోరణిలో ఆ అధికారికి ఫోన్ చేసి మాట్లాడటం గమనార్హం. ఆ అధికారి ఏ మాత్రం తగ్గక పోవడంతో తాడిపత్రి నుంచి మరో ఫోన్ రావడం, రూ. 10 వేల అపరాధ రుసుము విధించి వెళ్లిపోవడం కొసమెరుపు. సామన్యులను దోచేస్తున్నా ...అధికారులను మా వైపు చూడొద్దన్నట్లు వ్యవహరిస్తున్న నాయ కులను సామాన్యులు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందనే వాదనలు వినిపించాయి. బ్లాక్ మార్కెట్‌తో ఒకవైపు, తక్కు వ తూకంతో ఇంకోవైపు వినియోగదారులను ముంచేస్తున్నా అడపా దడపా చేపడుతున్న తనిఖీలు ఏ మాత్రం అక్రమాలను కట్టడి చేయలేకపో తున్నాయనే విమర్శలు లేకపోలేదు.

ఃగ్యాస్ తూకం తక్కువ..అవినీతి బరువు ఎక్కువ..! యాడికి మండలంలోని లక్ష్మిరంగనాథ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కింద సుమారు 12,000 మందికి పైగా వినియోగదారులున్నారు. ఇలా ఒక్కో సిలిండరులో సగటున 277 గ్రాములు తక్కువ తూకం వస్తోందంటే మొత్తం మీద 3,324 కిలోల గ్యాస్ ప్రతి మూడు నెలలకు(ఒక్కో సిలిండరు 3 నెలలు వస్తుంద నుకుంటే) వినియోగదారులు నష్టపోతున్నారన్నమాట. ఆ లెక్కన 3 నెలలకు సుమారు 224 సిలిండర్లు, ప్రతి నెలా సగటున 75 సిలిండర్ల గ్యాస్ వినియోగదారులు కోల్పోతున్నారు.

అంటే ప్రతి నెలా 73 వేలు, ఏడాదికి రూ. 8.8 లక్షలు ఏజెన్సీ నిర్వహకులు మింగేస్తున్నారంటే గ్యాస్ తూకం తక్కువే అయినా అవినీతి బరువు మాత్రం ఎక్కువేనని ఇట్టే తెలిసిపోతోంది. పౌరసరఫరాల శాఖ పర్యవేక్షణ పడకేయడం, తూనికలు కొలతల శాఖ సిబ్బంది కొరతతో తరచూ తనిఖీలు చేయలేక పోవడం ఏజెన్సీ నిర్వహకుల అక్రమాలకు వరంగా మారుతోంది.

చింతలరాయుని సన్నిధిలో 1554 నాటి "కొణిదెల కృష్ణమనాయని" గోపుర నిర్మాణ శాసనం - చరిత్రకారుడు మైనాస్వామి

శాసనాన్ని చూపుతున్న చరిత్రకారుడు మైనాస్వామి

తాడిపత్రిఅర్బన్, మే 21 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని చింతల వెంకటరమణస్వామి దేవాలయం ప్రవేశ ద్వార గోపురం గోడలపై "కొణిదెల చిన కృష్ణమనాయని" అనే తెలుగు శాసనాన్ని గుర్తించినట్లు చరిత్రకారుడు మైనాస్వామి పేర్కొన్నారు. విజయనగర సామ్రాజ్య నిర్మాణ శైలిలో నిర్మితమైన తాడిపత్రి ఆలయాలపై పరిశోధనలో భాగంగా చింతల వెంకటరమణస్వామి ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రాకారం మరియు ప్రధాన ప్రవేశ తూర్పు గోపుర నిర్మాణాన్ని తెలిపే ఆనంద నామ సంవత్సరం మార్గశిర మాసంలో రాసిన తెలుగు శాసనాన్ని మైనాస్వామి విశ్లేషించారు. ప్రాకారగోపురాల నిర్మాణ దాతల పేర్లు గుత్తి తిరుమల నాయని, కొణిదెల చిన కృష్ణమనాయని, చెన్నమశెట్టి కుమారుడు ఓబయ్య 510 వరహాలు, 210 వరహాలు నిర్మాణాల కోసం దానమిచ్చినట్లు శాసనంలో ఉందన్నారు. ప్రధాన ద్వారం ప్రవేశంలో ఎడమవైపు గల శాసనంలో సంవత్సరం పేరును "ఆనంద" అని ఉండగా, అంకెల్లో శాలివాహన శకవర్షాన్ని రాయలేదన్నారు. శాసనం మధ్యలో కొంత భాగం దెబ్బతిన్నదన్నారు. శాసనంలో పేర్కొన్న గుత్తి తిరుమలనాయని అరవీటి రామరాయల మనుమడని తన పరిశోధనలో తేలిందని చరిత్రకారుడు తెలిపారు. శాసనంలోని రాతను బట్టి గోపుర నిర్మాణ శాసనాన్ని సామాన్య శకం 1554 డిసెంబర్‌లో రాశారన్నారు. అప్పుడు విజయనగర సామ్రాజ్యా న్ని తుళువ సదాశివరాయలు నామమాత్రపు రాజుగా వ్యవహరిస్తుండగా, మహామండ లేశ్వరుని (ప్రధానమంత్రి) హోదాలో శ్రీకృష్ణదేవరాయల అల్లుడైన అరవీటి రామరాయలు అన్నీ తానై రాజ్యాన్ని పాలించినట్లు చరిత్రకారుడు వివరించారు. విజయనగర సామ్రాజ్య చక్రవర్తులు చేపట్టిన నిర్మాణాలు, చేసిన దానాలకు సంబంధించిన పలు శాసనాలు తాడిపత్రి ఆలయాల్లో వుండగా, తుళువ అచ్యుత దేవరాయల తులసికోట శాసనం సరికొత్త చారిత్రక అంశాలను ఆవిష్కరించిందని మైనాస్వామి పేర్కొన్నారు. చింతలరాయుని సన్నిధిని చింతల తిరువెంగళనాథ గుడిగా శాసనాల్లో రాశారని మైనాస్వామి పేర్కొన్నారు. ఈ పరిశోధనలో ఆలయ అర్చకులు శ్రీనివాస దేశికన్ పాల్గొన్నారు. తన పరిశోధనకు సంపూర్ణ సహకారం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డికి మైనాస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

దళితుల ఓట్లతో గెలిచి..దళితుల గొంతునే నొక్కేస్తున్న ప్రభుత్వం ఇది
దళిత ద్రోహి చంద్రబాబునాయుడు - నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంత్రి ఆంజనేయులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీసెల్ అధ్యక్షులు ఆంజనేయులు

బుక్కరాయసముద్రం మే 21 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేసిన వ్యాఖ్యలను వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంత్రి ఆంజనేయులు మండిపడ్డారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వైకాపా నియోజకవర్గం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆంజనే యులు మాట్లడుతూ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నియోజకవర్గం ప్రజల సమస్యలను పట్టించుకోకుండ గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రోడ్లు గుంతలమయం,రైతులు కష్టాల్లో ఉన్నారు.ఇవన్నీ వదిలేసి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శలు చేయడం ప్రజల దృష్టిమళ్లించే చౌకబారు రాజకీయమే అని విమర్శిం చారు, జగన్‌మో హన్‌రెడ్డిని విమర్శించే అర్హత నీకులేద న్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల పై దాడులు పెరిగి పోయా యి. దళితుల పై అన్యాయం జరుగుతున్నా టిడిపి కి చెందిన దళిత ఎమ్మె ల్యేలు నోరు మెదపడం లేదు పదవుల కోసం దళి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని తీవ్ర వాఖ్యలుచేశారు.

రామగిరి మండలం ఏడుగుర్రా లపల్లి గ్రామంలో మైనర్ మాలికను సామూహిక హత్యచారంచేస్తే ఒక్కరు కూడ నోరువిప్పలేదు వారిని పరామర్శించలేదు, మీరుకూడ దళితుల గురించి మాట్లడుతున్నారు, ఎస్సీ,ఎస్టీ.బీసీ, మైనార్టీలకు రాజకీయ గౌరవం సామా జిక భరోసా ఆర్థిక అండ ఇచ్చి అగ్రస్థానంలో నిలబెట్టిన నాయ కుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి అలాంటి నాయకుడిని విమర్శించే నైతిక అర్హత టిడిపి నేతలకు లేదన్నా రు.ఎన్నికల సమయ ంలో దళి తుల ఇళ్ల ముందు మోకాళ్ళ పై కూర్చునే చంద్రబాబు అధికారం లోకి వచ్చాక అదే దళితుల హక్కులను కాలరాస్తాడు ,అందుకే చంద్రబా బు నాయుడు దళిత ద్రోహిగా చూస్తున్నారు. జగన్ పాలనలో ప్రతి పేదింటికి సంక్షేమం చేరింది.ఇప్పుడు మా త్రం పేదవాడి ఇంట్లో భయం నిరాశ మోసం మాత్రమే కనిపిస్తున్నాయి.హామీలు ఇచ్చి మో సం చేయడం ప్రశ్నిస్తే కేసు లు పెట్టడం కూటమి ప్రభుత్వ పాలనగా మారింది.జగన్ పేరు చెప్పుకుని రాజకీయ మైలేజ్ తెచ్చుకోవాలని చూసేనేతలు ముందుగా తమ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లడాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ నాయకులు జడ్పిటీసీ నీలం భాస్కర్,నార్పల మండల అధ్యక్షుడు ప్రభుదా సు,గార్లదిన్నె మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నారాయణ స్వామి.వెంకటాపురం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఓటుపై అవగాహన

మాట్లాడుతున్న రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హజ్ కె.యం.షకీల్‌షఫీ

ఐక్యమత్యాన్ని చాటుతున్న సంఘం నేతలు

అనంతపురం, మే 21 ప్రభాతవార్త బ్యూరో

యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమాజంలో ప్రతి ఒక్కరికీ ఓటుపై అవగాహన కల్పించేందుకు, ఓటర్ లిస్టులో తప్పుల సవరణ, వెరిఫికేషన్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన సదస్సును స్థానిక పారడైస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హజ్ కె.యం.షకీల్‌షఫీ హాజరై, ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రసంగించారు.

ఓటు మన ఆయుధం ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ తమ ఓటును ఖచ్చితంగా వెరిఫై చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటర్ లిస్టులో పేర్లు తొలగింపు కాకుండా చూసుకోవడం, కొత్త ఓటర్ల నమోదు మరియు తప్పుల సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్య తగా పూర్తి చేయాలని సూచించారు. మైనారిటీలు మరియు వెనుకబడిన వర్గాల ఓటు హక్కును కాపాడుకోవడానికి ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతో దోహదపడతాయని, మైనార్టీలు చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వసీం, యుజెఎసి కన్వీనర్ జాఫర్, అడ్వకేట్లు ఆర్.రెహ్మాన్, బాకే బాబీబుల్లా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాదా గాంధీ, కాంగ్రెస్ నాయకులు ఎం. ఎం.డి.ఏ ఇమా మ్, నవాజ్ ఖాద్రి సాహెబ్, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు రిజ్వాన్, మాజీ కార్పొరేటర్ ఇసాక్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మునవర్, ఐఎంఎం మహబూబ్ బాషా, మాన వ హక్కుల జాకీర్ గిరితిది సభ్యులు జమాతే ఇస్లామీ హింద్ సభ్యులు ఇమాములు, ముతవల్లిలు తదితరులు పాల్గొన్నారు.